# ద్వితీయోపదేశ కాండము 21వ అధ్యాయము

## చంపినవాడెవడో తెలియకయుండిన యెడల

1 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో ఒకడు చంపబడి పొలములో పడియుండుట కనబడునప్పుడు, వాని చంపిన వాడెవడో అది తెలియకయుండిన యెడల 2 నీ పెద్దలును నీ న్యాయాధిపతులును వచ్చి చంపబడినవాని చుట్టునున్న పురముల దూరము కొలిపింపవలెను. 3 ఏ ఊరు ఆ శవమునకు సమీపముగా ఉండునో ఆ ఊరి పెద్దలు ఏ పనికిని పెట్టబడక కాడి యీడ్వని పెయ్యను తీసికొని 4 దున్నబడకయు విత్తబడకయునున్న యేటి లోయలోనికి ఆ పెయ్యను తోలుకొనిపోయి అక్కడ, అనగా ఆ లోయలో ఆ పెయ్యమెడను విరుగ తియ్యవలెను. 5 అప్పుడు యాజకులైన లేవీయులు దగ్గరకు రావలెను. యెహోవాను సేవించి యెహోవా నామమున దీవించుటకు ఆయన వారిని ఏర్పరచుకొనెను గనుక వారి నోటిమాటచేత ప్రతి వివాదమును దెబ్బవిషయమైన ప్రతి వ్యాజ్యెమును విమర్శింపబడవలెను. 6 అప్పుడు ఆ శవమునకు సమీపమందున్న ఆ ఊరి పెద్దలందరు ఆ యేటి లోయలో మెడ విరుగ తీయబడిన ఆ పెయ్యపైని తమ చేతులు కడుగుకొని 7 – మా చేతులు ఈ రక్తమును చిందింపలేదు, మా కన్నులు ఇది చూడలేదు. 8 యెహోవా, నీవు విమోచించిన నీ జనమైన ఇశ్రాయేలీయుల నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగనిమ్ము; నీ జనమైన ఇశ్రాయేలీయుల మీద నిర్దోషి యొక్క ప్రాణము తీసిన దోషమును మోపవద్దని చెప్పవలెను. అప్పుడు ప్రాణము తీసిన దోషమునకువారి నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగును. 9 అట్లు నీవు యెహోవా దృష్టికి యథార్థమైనది చేయునప్పుడు నీ మధ్యనుండి నిర్దోషియొక్క ప్రాణము విషయమైన దోషమును పరిహరించెదవు.

**Deuteronomy 21:*The expiation of uncertain murder.*** 21:1 If *one* be found slain in the land which the LORD thy God giveth thee to possess it, lying in the field, *and* it be not known who hath slain him: 21:2 Then thy elders and thy judges shall come forth, and they shall measure unto the cities which *are* round about him that is slain: 21:3 And it shall be, *that* the city *which is* next unto the slain man, even the elders of that city shall take an heifer, which hath not been wrought with, *and* which hath not drawn in the yoke; 21:4 And the elders of that city shall bring down the heifer unto a rough valley, which is neither eared nor sown, and shall strike off the heifer's neck there in the valley: 21:5 And the priests the sons of Levi shall come near; for them the LORD thy God hath chosen to minister unto him, and to bless in the name of the LORD; and by their word shall every controversy and every stroke be *tried:* 21:6 And all the elders of that city, *that are* next unto the slain *man,* shall wash their hands over the heifer that is beheaded in the valley: 21:7 And they shall answer and say, Our hands have not shed this blood, neither have our eyes seen *it.* 21:8 Be merciful, O LORD, unto thy people Israel, whom thou hast redeemed, and lay not innocent blood unto thy people of Israel's charge. And the blood shall be forgiven them. 21:9 So shalt thou put away the *guilt of* innocent blood from among you, when thou shalt do *that which is* right in the sight of the LORD.

## చెరపట్టబడిన దానిని పెండ్లి చేసికొనదలచిన యెడల

10 నీవు నీ శత్రువులతో యుద్ధము చేయబోవునప్పుడు నీ దేవుడైన యెహోవా నీ చేతికి వారిని అప్పగించిన తరువాత 11 వారిని చెరపెట్టి ఆ చెరపట్టబడినవారిలో రూపవతియైన దానిని చూచి ఆమెను మోహించి ఆమెను పెండ్లి చేసికొన మనస్సయి 12 నీ యింట ఆమెను చేర్చుకొనిన తరువాత ఆమె తల క్షౌరము చేయించుకొని 13 గోళ్లను తీయించుకొని తన చెరబట్టలు తీసివేసి నీ యింట నివసించి యొక నెలదినములు తన తండ్రులనుగూర్చి ప్రలాపన చేయుటకు నీవు ఆమెకు సెలవియ్యవలెను. తరువాత నీవు ఆమె యొద్దకుపోయి ఆమెను పెండ్లిచేసికొనవచ్చును; ఆమె నీకు భార్యయగును. 14 నీవు ఆమె వలన సంతుష్టి నొందనియెడల ఆమె మనస్సు వచ్చిన చోటికి ఆమెను సాగనంపవలెనే గాని ఆమెను ఎంతమాత్రమును వెండికి అమ్మకూడదు; నీవు ఆమెను అవమానపరచితివి గనుక ఆమెను దాసివలె చూడకూడదు.

***Respecting a captive taken to wife.*** 21:10 When thou goest forth to war against thine enemies, and the LORD thy God hath delivered them into thine hands, and thou hast taken them captive, 21:11 And seest among the captives a beautiful woman, and hast a desire unto her, that thou wouldest have her to thy wife; 21:12 Then thou shalt bring her home to thine house; and she shall shave her head, and pare her nails; 21:13 And she shall put the raiment of her captivity from off her, and shall remain in thine house, and bewail her father and her mother a full month: and after that thou shalt go in unto her, and be her husband, and she shall be thy wife. 21:14 And it shall be, if thou have no delight in her, then thou shalt let her go whither she will; but thou shalt not sell her at all for money, thou shalt not make merchandise of her, because thou hast humbled her.

## జ్యేష్ఠత్వాధికారము

15 ప్రేమింపబడునదొకతెయు ద్వేషింపబడునదొకతెయు ఇద్దరు భార్యలు ఒక పురుషునికి కలిగియుండి, ప్రేమింపబడినదియు
ద్వేషింపబడినదియు వాని వలన బిడ్డలు కని 16 జ్యేష్ఠకుమారుడు ద్వేషింపబడినదాని కొడుకైన యెడల, తండ్రి తనకు కలిగినదానిని
తన కుమారులకు స్వాస్థ్యముగా ఇచ్చునాడు ద్వేషింపబడిన దాని కుమారుడైన జ్యేష్ఠునికి మారుగా ప్రేమింపబడిన దాని కుమారుని
జ్యేష్టునిగా చేయకూడదు. 17 ద్వేషింపబడినదాని కుమారునికి తండ్రి తన ఆస్తి అంతటిలో రెట్టింపు భాగమిచ్చి వానినే జ్యేష్ఠునిగా
ఎంచవలెను. వీడు వాని బలప్రారంభము గనుక జ్యేష్ఠత్వాధికారము వీనిదే.

***The first-born not to be disinherited for private affection.*** 21:15 If a man have two wives, one beloved, and another hated, and they have born him children, *both* the beloved and the hated; and if the firstborn son be hers that was hated: 21:16 Then it shall be, when he maketh his sons to inherit *that* which he hath, *that* he may not make the son of the beloved firstborn before the son of the hated, *which is indeed* the firstborn: 21:17 But he shall acknowledge the son of the hated *for* the firstborn, by giving him a double portion of all that he hath: for he *is* the beginning of his strength; the right of the firstborn *is* his.

## విధేయుడు కాక తిరుగబడిన కుమారుడు

18 ఒకని కుమారుడు మొండివాడై తిరుగబడి తండ్రిమాట గాని తల్లిమాటనుగాని వినకయుండి, వారు అతని శిక్షించిన తరువాత
యును అతడు వారికి విధేయుడు కాకపోయిన యెడల 19 అతని తల్లిదండ్రులు అతని పట్టుకొని ఊరి గవినియొద్ద కూర్చుండు పెద్దల
యొద్దకు అతని తీసికొని వచ్చి 20 – మా కుమారుడైన వీడు మొండివాడై తిరుగబడియున్నాడు; మా మాట వినక తిండిబోతును
త్రాగుబోతును ఆమెనని ఊరి పెద్దలతో చెప్పవలెను. 21 అప్పుడు ఊరి ప్రజలందరును రాళ్లతో అతని చావగొట్టవలెను. అట్లు ఆ చెడు
తనమును నీ మధ్యనుండి పరిహరించుదువు. అప్పుడు ఇశ్రాయేలీయులందరు విని భయపడుదురు. 22 మరణశిక్షకు తగిన పాపము
ఒకడు చేయగా అతని చంపి మ్రానిమీద వ్రేలాడదీసిన యెడల 23 అతని శవము రాత్రివేళ ఆ మ్రానిమీద నిలువకూడదు. వ్రేలాడ
దీయబడినవాడు దేవునికి శాపగ్రస్తుడు గనుక నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న దేశమును నీవు అపవిత్రపరచకుండునట్లు
అగత్యముగా ఆ దినమున వానిని పాతిపెట్టవలెను.

***A stubborn son to be stoned. Malefactors not to be left hanging all night.*** 21:18 If a man have a stubborn and rebellious son, which will not obey the voice of his father, or the voice of his mother, and *that,* when they have chastened him, will not hearken unto them: 21:19 Then shall his father and his mother lay hold on him, and bring him out unto the elders of his city, and unto the gate of his place; 21:20 And they shall say unto the elders of his city, This our son *is* stubborn and rebellious, he will not obey our voice; *he is* a glutton, and a drunkard. 21:21 And all the men of his city shall stone him with stones, that he die: so shalt thou put evil away from among you; and all Israel shall hear, and fear. 21:22 And if a man have committed a sin worthy of death, and he be to be put to death, and thou hang him on a tree: 21:23 His body shall not remain all night upon the tree, but thou shalt in any wise bury him that day; (for he that is hanged *is* accursed of God;) that thy land be not defiled, which the LORD thy God giveth thee *for* an inheritance.